# బైబిలు సంవత్సరాది పండుగ

నీ ఎలోహీం అయిన యావె కన్నులు సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతము వరకు ఎల్లప్పుడు దాని మీద ఉండును. ద్వితీ 11:12

లేఖనముల పరంగా సంవత్సరాది అనగా నీసాన్/అబీబ్ 1వ దినము, సంవత్సరాంతము అనగా అదార్ 29వ దినము. దయతో బైబిలు క్యాలెండరును పరిశీలించండి. ఆది 1:14, కీర్తనలు 104:19,136:8,9, యిర్మీయా 31:35

- ☛ నెలలో ఈ నెల మీకు మొదటిది ఇది మీ సంవత్సరమునకు మొదటి నెల....... నిర్గమ 12:2
- ☛ నీసాన్ మాసమున అనగా ప్రథమ మాసమున..................................ఎస్తేరు 3:7
- ☛ సంవత్సరమును దయాకిరీటము ధరింపజేసియున్నావు...........................కీర్తనలు 65:11

| బైబిల్ నెలలు | దినములు | రిఫరెన్స్ | రోమన్ క్యాలెండర్ |
|---|---|---|---|
| 1. నీసాన్/అబీబ్ | 30 దినములు | ఎస్తేరు 3:7 | మార్చి - ఏప్రిల్ |
| 2. జీఫ్/ఇయ్యార్ | 29 దినములు | 1 రాజులు 6:1 | ఏప్రిల్ - మే |
| 3. సీవాన్ | 30 దినములు | ఎస్తేరు 8:9 | మే - జూన్ |
| 4. తమ్మూజ్ | 29 దినములు | జెకర్యా 8:19 | జూన్ - జూలై |
| 5. అవ్ | 30 దినములు | యిర్మీయా 52:12 | జూలై - ఆగష్టు |
| 6. ఏలూల్ | 29 దినములు | నెహెమ్యా 6:15 | ఆగష్టు - సెప్టెంబర్ |
| 7. ఏతనీమ్/టిష్రి | 30 దినములు | 1 రాజులు 8:2 | సెప్టెంబర్ - అక్టోబర్ |
| 8. బూల్/మార్హెసెవాన్ | 29 దినములు | 1 రాజులు 6:38 | అక్టోబర్ - నవంబర్ |
| 9. కిస్లేవ్ | 30 దినములు | జెకర్యా 7:1 | నవంబర్ - డిశెంబర్ |
| 10. టెబేత్ | 29 దినములు | ఎస్తేరు 2:16 | డిశెంబర్ - జనవరి |
| 11. శెబాట్ | 30 దినములు | జెకర్యా 1:7 | జనవరి - ఫిబ్రవరి |
| 12. ఆదార్ | 29 దినములు | ఎస్తేరు 3:7,13 | ఫిబ్రవరి - మార్చి |

పరమతండ్రియైన యావె మనుష్యుల కొరకు కొన్ని నియామకకాలములు ఏర్పాటు చేసియున్నాడు చదవండి లేవీ 23వ అధ్యాయం, యోబు 24:1; ఆ కాలములయందు మనుష్యులు తప్పక ఆయన సన్నిధికి/ఆలయమునకు/మందిరమునకు రావలసియున్నది. నియామక కాలములను బట్టే ఆయన పండుగలను కూడా నిర్ణయించాడు. ఆ పండుగలనే యషువ మెస్సీయ, ఆయన శిష్యులు చేసారు. ఈ క్రింది ఆధారములు చూడండి.

మరియు ఉత్సవదినమందును నియామక కాలముల యందును నెలల ఆరంభదినముల యందును మీరు దహనబలులను గాని, సమాధాన బలులను గాని అర్పించునప్పుడు ఆ బూరలు ఊదవలెను. సంఖ్యా 10:10, 28:11

నెల నెల మొదటి దినమున యావెకు దహనబలి అర్పించవలెను సంఖ్యా 10:10, 28:11 అటులనే ఈ వాక్యములు కూడా చదవండి యెహెజ్కేలు 46:1,3,9, లేవీ 23వ అధ్యాయం.

| బైబిలులోని యావె పండుగలు | క్రొత్త నిబంధనలో మెస్సీయ, ఆయన శిష్యులు ఆచరించినవి |
|---|---|
| **1. పస్కా పండుగ**<br>లేవీ 23:5 | మెస్సీయ మరణ దినమునకు సాదృశ్యము రొట్టె-ద్రాక్షారసం తీసుకుంటూ పాద ప్రక్షాళణతో ఆచరించవలసిన పండుగ. నిర్గమ 13:10, లూకా 2:41, కొరింథీ 5:7,8, మత్తయి 26:1-30, మార్కు 14:1-25, లూకా 22:1-23, యోహాను 12:1, 13:1-35, అ॥కార్య 12:4, 20:6, 1కొరింథీ 11:23-31 |

| | |
|---|---|
| **2. పులియని రొట్టెల పండుగ**<br>లేవీ 23:6-8 | అ॥కార్య 12:3, 20:6, 1కొరింథీ 5:8, పులిపిండి లేని ఆత్మీయ జీవితమును గూర్చి తెలియపరుస్తున్న పండుగ. |
| **3. వారముల పండుగ**<br>(పెంతెకోస్తు పండుగ)<br>లేవీ 23:9-21 | అ॥కార్య 2:1, 20:16, 1కొరింథీ 16:9, అపోస్తులులందరూ ఆచరించిన పండుగ ఇది. సౌలు ఈ పండుగకు త్వరపడుచూ యరూషలేమునకు వెళ్ళుచున్నట్లు చూడగలము. |
| **4. జ్ఞాపకార్థ శృంగధ్వని పండుగ**<br>లేవీ 23:23-25 | ఇది మెస్సీయ రెండవ రాకడను తెలియజేయు పండుగ 2థెస్స 4:16 |
| **5.పాప ప్రాయశ్చిత్తార్థ పండుగ**<br>(ఉపవాస దినము)<br>లేవీ 23:26-32 | మెస్సీయ రక్తము ద్వారా మన పాప ప్రాయశిత్తార్థమును తెలియజేయు పండుగ. అ॥కార్య 27:9 |
| **6. పర్ణశాలల పండుగ**<br>(గుడారముల పండుగ)<br>లేవీ 23:33-35,39-44 | యోహాను 7:2-14,37 అ॥కార్య 18:21, ఇంగ్లిష్ బైబిలులో చదవండి.తెలుగు బైబిలులో ఈ వాక్యము లేదు. మెస్సీయ జన్మదినమును సూచిస్తుంది. |
| **7. అంత్యదినమైన మహాదినము**<br>లేవీ 23:36+39 | యోహాను 7:37, ఇది రాబోయే తీర్పు దినమునకు సాదృశ్యమైయున్న దినము |
| **8. వారపు విశ్రాంతి దినము**<br>లేవీ 23:3 | మెస్సీయ, అపోస్తలులు ఆచరించారు. మత్తయి 24:20, హెబ్రీ 4:9, లూకా 4:16 |
| **9. నెలపొడుపు విశ్రాంతి దినము**<br>సంఖ్యా 10:10, 28:11 | ఆచరించమని వ్రాయబడింది.కొలస్సీ2:16,17 |

క్రొత్త నిబంధనలో సమాజముగా కూడుట మానక హెబ్రీ 10:24 అనే మాట లేవీకాండము 23వ అధ్యాయములోని నియామకకాలములను సూచిస్తుంది. సమాజముగా కూడాలి (1కొరింథీ 14:26,27, 11:17-19, మత్తయి 18:20) సమాజములు ఎప్పుడెప్పుడు కూడుకొని ఆయనను ఆరాధించాలో అనునది లేవీ 23వ అధ్యాయము స్పష్టముగా చెపుతుంది. అటులనే యోబు 24:1, మరియు యెహెజ్కేలు 46:1,3,9 వచనాలు ఋజువుపర్చుచున్నవి.

చాలా మంది క్రైస్తవ బోధకులు వాక్యమెరుగక బైబిలు క్యాలెండరుకి సంబంధించిన రిఫరెన్సులు జూలియస్ సీజర్ (B.C 45) మరియు గ్రిగోరియన్ క్యాలెండరుకు (A.D 1582) ముడిపెట్టి విశ్వాసులను మోసగించుచున్నారు. సత్యాన్వేషులైన మీరు అట్టి అబద్ద బోధకుల ద్వారా మోసపోవద్దని మనవి చేయుచున్నాము. బైబిలు సంవత్సరాదిని గూర్చి ఆది 8:15, నిర్గమ 40:2, 2దిన 29:17, ఎజ్రా 7:9, 10:17, యెహెజ్కేలు 29:17, 45:18లో చదువవచ్చును. ఇంకనూ పూర్తి వివరములకై మమ్మును సంప్రదించండి

బైబిలు సంవత్సరాది ఈ సంవత్సరం మార్చి16న (మార్చి 15 సాయంకాలం కూడిక) వచ్చినది గనుక మీరంతా వచ్చి బైబిలు సంవత్సరాది పండుగలో పాలుపొందవలసినదిగా మిమ్మును కోరుచున్నాము.

## We Wish You all a Happy Biblical New Year

***ఇంకనూ పూర్తి వివరములకు మన వెబ్‌సైట్‌ను www.aotle-india.org దర్శించండి***

**ప్రాంతీయ చిరునామా:**


**AOTLE - INDIA**
Malikipuram - 533 253
E.G.Dist., A.P., India
Cell : 98493 85038
**E-mail:**satyamunakaiporatam@gmail.com